క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

భానుపురి : మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అందించనున్న లక్ష ఆర్థికసాయం కోసం జిల్లాలోని క్రైస్తవులు దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. బీసీలకు అందిస్తున్న తరహాలోనే మైనార్టీలకు ప్రభుత్వం ఎకనామికల్ సపోర్ట్ కింద 100% సబ్సిడీతో ఈ ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ఈనెల 31 నుంచి ఆగస్టు 14వ తేదీ వరకు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కూలిన ఇళ్ల పరిశీలన



తుంగతుర్తిలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీటీసీ చెరుకు సృజన

తుంగతుర్తి : ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రానికి చెందిన రవీంద్రచారి ఇల్లు కూలిపోయింది. కూలిన ఇంటిని శనివారం స్థానిక ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ పరిశీలించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. అలాగే పక్కనే ఉన్న ఎర్ర కృష్ణ ఇల్లు స్వల్పంగా దెబ్బతినడంతో ఆ ఇంటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దున్నపోతుల కృష్ణ బొజ్జ, సాయికిరణ్, బొంకూరి సాయికుమార్, తడకమల్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

భానుపురి : పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అధిక శ్రావణమాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, మహా గౌరీ అష్టోత్తర శత నామావళి పూజ, లక్ష్మీ అష్టోత్తరం, విష్ణు సహస్రనామావళి పారాయణం నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు సింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, గుండా శ్రీధర్, సోమ య్య, కృష్ణమూర్తి, వనపర్తి సువర్ణ లక్ష్మి పాల్గొన్నారు.

విరాళం అందజేత

మద్దిరాల : కుక్కడం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఏనెకుంట తండాకు చెందిన బానోతు రామచంద్రు రూ.1,10,116 లను, కుక్కడం గ్రామానికి చెందిన ఆరుసూర్ల సత్తయ్య యాదమ్మ దంపతులు రూ.50,001 లను శనివారం విరాళంగా అందించారు. ఆ నగదును ఆలయ అర్చకుడు వరదాచార్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిలివేరు రాము, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు వేయించాలి

అర్వపల్లి : ప్రభుత్వం ఉచితంగా అందించే నీలి నాలుక రోగ నిరోధక టీకాలను జీవాలకు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్ కోరారు. శనివారం జాజిరెడ్డిగూడెంలో 1250 జీవాలకు నీలి నాలుక రోగ నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది యాకయ్య, పెంపకందారులు నోముల భద్రయ్య, హనుమంతు, బొల్లం వెంకన్న పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిలి గ్రామంలో ఎన్ఆర్ఐ దామెర సంతోష్‌కుమార్-మానస దంపతుల సహకారంతో రూ.4లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. ఆ ప్లాంట్‌ను శనివారం సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌతమి, రావుల వెంకన్న పాల్గొన్నారు.

భీమారం బ్రిడ్జిపై రాకపోకల పునరుద్ధరణ



బ్రిడ్జిని పరిశీలిస్తున్న అధికారులు

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట-మిర్యాలగూడెం మధ్య ఉన్న భీమారం బ్రిడ్జిపై మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెండు, మూడు రోజులుగా వాహనాల రాకపోకలు నిలిపివేశారు. శనివారం మూసీ వరద తగ్గుముఖం పట్టడంతో భీమారం బ్రిడ్జిపై నుంచి రాకపోకలను పునరుద్ధరిస్తున్నట్లు రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ వెంకన్న తెలిపారు. మేరకు భీమారం బ్రిడ్జిని పరిశీలించారు. వారి వెంట రూరల్ ఎస్ఐ సాయిరాం ఉన్నారు.

ఎస్ఐకి సన్మానం

తిరుమలగిరి : తిరుమలగిరి మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్‌ను మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుకూరి శ్రీను, ప్రసాద్, చంద్రయ్య, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్



నాగారం మండల సర్వసభ్య సమావేశంలో..



అర్వపల్లిలో మృతురాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం నిర్వహించిన తిరుమలగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే వివిధ వర్గాలకు లబ్ధి చేకూరే విధంగా ప్రత్యేక పథకాలు అందిస్తున్నారన్నారు. యాదవులకు త్వరలోనే గొర్రెలు పంపిణీ చేస్తామని తెలిపారు. దళిత బంధు పథకం కింద త్వరలోనే నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరవుతాయని తెలిపారు. సంక్షేమ పథకాలు నిరంతరం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, జెడ్పీటీసీ దూపటి అంజలి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌కు వినతి

తెలంగాణ సమగ్ర శిక్షణలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి పే స్కేల్ అమలు చేయాలని ఎమ్మెల్యే కిషోర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ప్రతి ఉద్యోగికి రూ.10 లక్షల జీవిత బీమా, ఆరోగ్య బీమా కింద రూ.5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పులిగిల్ల శ్యామ్, సోమేష్, సుష్మిత, కవిత, సత్యనారాయణ, రేణుక, లత, సునీత, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల ఆత్మగౌరవాన్ని పెంచిన ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకుంటుందని, వీఆర్‌ఏలకు పే స్కేల్ ప్రకటించి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో తుంగతుర్తి నియోజకవర్గ వీఆర్‌ఏల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ దాసరి వీరన్న, నాగమల్లేష్, పల్లెర్ల వెంకన్న, నాగరాజు, మేకల యాదగిరి, దాసరి రమేష్, లింగయ్య, అశోక్, వినోద్‌రెడ్డి, జహంగీర్, సైదులు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్న అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వివిధ శాఖలు చేపట్టిన పనులపై ఆయా అధికారులతో చర్చించి, పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు పాలేపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ జి.శోభారాణి, ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీకాంత్, ఏఈఈ చందన, ఎంఈఓ బి.బాలునాయక్, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసపత్రం అందజేత

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందనకు శనివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ జి.శోభారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీకాంత్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్య, కల్లెట్లపల్లి సోమక్క, డి.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి తండ్రి యారాల రవీందర్‌రెడ్డిలు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ శనివారం మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమిరె అల్లయ్య కుటుంబ సభ్యులకు రూ.25,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, ఎర్ర యాదగిరి, వద్దే పరశురాములు, ఈదుల కిరణ్, చిల్లర చంద్రమౌళి, నాతి మహేష్, జంపాల రాజు, ఎర్ర నరేష్, శ్రీనివాస్, చిరంజీవి, నగేష్, సంపెట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి, కాసర్లపహాడ్‌లో ఇటీవల మృతి చెందిన చిల్లంచర్ల మేఘమాల, వేముల భద్రమ్మ కుటుంబాలను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. భద్రమ్మ కుటుంబీకులకు రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, బైరబోయిన రామలింగయ్య, కసుకు శ్రీనివాస్, కేవీ, ఉపసర్పంచ్ ప్రభాకర్, కడారి నరేష్, రాజలింగం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నాట్లు వేసి నిరసన



రూప్లా తండాలో రోడ్డుపై బతుకమ్మలు వదులుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలోని రూప్లా తండాకు బీటీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోడ్డుపై నాట్లువేసి, బతుకమ్మలు వదిలి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తండాకు బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.10 లక్షల ప్రత్యేక గ్రాంట్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, యుగేంధర్, అంబేద్కర్, జమ్మిలాల్, రామోజీ, నాగరాజు, రవి, మహేష్, వెంకన్న, కృష్ణ, వంశీ, యశ్వంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ ట్యాంక్‌బండ్ పేరుతో నిరసన



చెత్తా చెదారంతో పేరుకపోయిన కాల్వను పరిశీలిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ వెనుక వైపు ఉన్న 3వ వార్డులో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వార్డు కౌన్సిలర్ వలస మహాలక్ష్మి మల్సూర్ గౌడ్ అన్నారు. శనివారం బీజేపీ నాయకులతో కలిసి ట్యాంక్‌బండ్ వెనుక భాగాన్ని పరిశీలించి సెల్ఫీ విత్ ట్యాంక్‌బండ్ పేరుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సుందరంగా తీర్చిదిద్దామంటున్న ట్యాంక్‌బండ్‌కు ఆనుకొని ఉన్న మురుగుకాల్వలో చెత్తాచెదారం పేరుకపోయిందన్నారు. మురికి వాసన, పందులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ట్యాంక్‌బండ్ అభివృద్ధి చేసినట్లు చెప్పుకుంటున్న మంత్రి జగదీష్‌రెడ్డికి ట్యాంక్‌బండ్‌కు మరోవైపు ఉన్న 30, 43, 42వ వార్డు ప్రజలు కనబడడం లేదన్నారు. ట్యాంక్‌బండ్ మీదికి వెళ్లి సెల్ఫీలు దిగే మంత్రి వెనుక వైపు ఉన్న వార్డుల్లోకి వెళ్లి సెల్ఫీలు దిగితే ప్రజలు పడే బాధేమిటో తెలిసి ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, జిల్లా కోశాధికారి పగిళ్ల సుసిందర్ రెడ్డి, జిల్లా నాయకులు పాలగాని ధనుంజయ్ గౌడ్, సంధ్యాల సైదులు, పాటి కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాకరుణ శాఖాహార ర్యాలీ



మాట్లాడుతున్న రాధాకృష్ణ

భానుపురి: పిరమిడ్ స్పిర్చ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్, తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటలో మెగా మహాకరుణ సద్భావన ర్యాలీ నిర్వహించనున్నట్లు శివ సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షుడు కోటగిరి రాధాకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జంతు ప్రేమికులు, శాఖాహారులు వేలాదిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగే సందేశాల కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి జగదీష్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు తోట శ్యామ్‌ప్రసాద్, సోమయ్య, రమేష్ పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న దీక్ష



మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న దీక్ష చేస్తున్న స్వీపర్లు

సూర్యాపేటటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట స్కూల్ స్వీపర్లు శనివారం మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నార్ల పరశురాం మాట్లాడారు. స్వీపర్ల చేత వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడంలేదని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నెమ్మాది నాగేశ్వరరావు, కార్యదర్శి రసూల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.జానకి, కార్యవర్గ సభ్యులు పి.రమేష్, ఎస్‌కే.జానీ, మదార్, వెంకటేశ్వర్లు, మరియమ్మ, కోటమ్మ, లింగమ్మ, లచ్చిరాం నాయక్, యాగయ్య, తావురియా పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట రూరల్ : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో 15వ శతాబ్దం నాటి మహాకవి పిల్లలమర్రి పినవీరభద్రుని విగ్రహ ఏర్పాటు, పురాతన గ్రంథాలయ పునరుద్ధరణకై శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బాలే ఆనంద్, కమిటీ అధ్యక్షుడిగా చింతలచెరువు నాగరాజు, ఉపాధ్యక్షులుగా కుమ్మరికుంట్ల నాగరాజు, రేగుల ఉపేందర్ కోశాధికారిగా కొరివి సతీష్ ఎన్నికయ్యారు. సమావేశంలో రాపర్తి మహేష్ కుమార్, జెరిపోతుల భిక్షం, ఐతగోని మహేష్, నక్క సైదులు, దాసరి శంకర్, గంగాధర సతీష్, బంగారి నరేష్, కొండ సాయి, తుటిపల్లి మహేష్, చెరుకుపల్లి కర్ణాకర్, నవీన్, గోపి, వెంకటేష్, సాయి పాల్గొన్నారు.

పాఠశాలల్లోకి అనుమతించకపోవడం సరికాదు



చివ్వెంల : మాట్లాడుతున్న సునీల్

చివ్వెంల : విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల నాయకులు, మీడియా రావద్దని విద్యాశాఖ కమిషనర్ దేవసేన డీఓలకు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (డీఎస్ఓ) జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్పంగు సునీల్ అన్నారు. శనివారం బి.చందుపట్ల గ్రామంలో సంఘం మండల నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ నాయకులు బచ్చలకూరి వెంకటేష్, శ్రీకాంత్, నరేందర్, గోపి, నవీన్, సందీప్, మల్లయ్య పాల్గొన్నారు.

అనుమతించకపోవడం అప్రజాస్వామికం

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను అనుమతించకుండా విద్యాశాఖ ఇచ్చిన నోటీసులు అప్రజాస్వామికమని బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. శనివారం ఎర్రపహాడ్‌లో విలేరులతో మాట్లాడారు. ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : తెలంగాణ ప్రజలు కలలుగన్న అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షఫీవుల, గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, రవి నాయక్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, పెద్దిరెడ్డి రాజా, శెనగని రాంబాబు గౌడ్, స్వామి నాయుడు, ధర్మానాయక్, అయితగోని సైదులు, ఇరుగు సంజీవ, రాంబాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



చివ్వెంలలో సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



ఆత్మకూరులో..

చివ్వెంల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 24వ రోజుకు చేరింది. సమ్మెలో మండల అధ్యక్షుడు సాగర్, భానోతు కృష్ణ, గోగుల ఈదయ్య, రాంబాబు, ఉప్పలయ్య, శంకర్, సురేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్‌కు వినతి..

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు శనివారం జీపీ కార్మికులు తిరుమలగిరిలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బక్కయ్య, రాజు, యాకయ్య, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆత్మకూరు (ఎస్) : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు గంటా నాగయ్య, ధనియాకుల శ్రీకాంత్, జిల్లా జేఏసీ పంచాయతీ కార్మికుల నాయకులు తస్నీరు వెంకన్న, మండలం వెంకన్న, బండారు సైదులు, ప్రసాద్, పవన్, పీటర్, శ్రీను, లింగానాయక్, వెంకన్న, అంజయ్య, శేఖర్, నాగమ్మ, భిక్షం, రంగయ్య, రాములు, బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 24వ రోజు కొనసాగింది. అర్వపల్లిలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సమ్మెలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడాలి

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని వీఆర్‌ఏల సంఘం, ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న 24వ రోజు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం నాయకులు, ఐఎఫ్‌టీయూ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై కక్ష సాధింపు మానుకోవాలి

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెకు మద్దతు తెలిపారు. సమ్మెలో నకిరేకంటి నర్సయ్య, విజయ్, సత్తెమ్మ, ఎల్లమ్మ, సత్యం, మట్టయ్య, గోపాల్, బాలాజీ, లక్ష్మయ్య, శ్రీను, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



పెన్‌పహాడ్‌లో..

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



అర్వపల్లి : కొమ్మాలలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..

అర్వపల్లి : మండల వ్యాప్తంగా మొహర్రం వేడుకలను హిందువులు, ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కొమ్మాల, బొల్లంపల్లి, కాసర్లపహాడ్, రామన్నగూడెం తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన పీర్లను శనివారం చెరువుల్లో నిమజ్జనం చేశారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం మొహర్రం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎండీ మునీర్‌ఖాన్, షేక్ సర్దార్, ఎండీ జాని ఆఫ్ ఖాన్, అబ్బాసలీ, ఖాసీం, యాకుబ్, మల్సూర్, బాలే సైదా, గౌస్ మియా, రఫీ, ఇమామ్ సాహెబ్, నాగులు మీరా, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.


నాగారం : త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం రాత్రి పెద్దశరగత్‌ను పురస్కరించుకొని పీర్ల కొట్టాల ఎదుట అగ్నిగుండాలను ఏర్పాటు చేసి ఆలావా ఆట ఆడారు. అనంతరం తెల్లవారు జామునుంచి పీర్లను ఊరేగించారు. రాత్రి కర్బలాకు తరలించారు.

రూ.20,000 విరాళం


పస్తాలలో పీర్లకొట్టం నిర్మాణానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ శనివారం రూ.20వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మొహర్రం వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామానికి చెందిన నాతి బ్రదర్స్ మొహర్రం పండగ సందర్భంగా డప్పు కళాకారులకు రూ.8,500 విలువ గల 12 డప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలోఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

పెన్‌పహాడ్ : త్యాగానికి ప్రతీక మొహర్రం అని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మొహర్రం సందర్భంగా అనంతారంలో పీర్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, ముస్లింలు పాల్గొన్నారు.



నాగారం : పస్తాలలో..



పెన్‌పహాడ్ : అనంతారంలో..

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

అర్వపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శనివారం పూర్యతండాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి



ప్రమాణం స్వీకారం చేస్తున్న టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ సభ్యులు

భానుపురి : టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూనియన్ జిల్లా గౌరవ సలహాదారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన భవనానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం ప్రొప్రైటర్ రాచర్ల కమలాకర్, టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పట్టణ అధ్యక్షులు అన్నమయ్య రాము యాదవ్, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల క్రిష్ణ, కోశాధికారి షేక్ మస్తాన్, వ్యవస్థాపక అధ్యక్షుడు సోమేష్, గౌరవ అధ్యక్షుడు యూసుఫ్ ఖాన్, మూర్తి, వెంకటేష్, లింగారెడ్డి, నగేష్, గౌరవ సలహాదారులు శ్యామ్, యల్లయ్య, నరేందర్, శ్రీను, సురేందర్ నాయుడు, నాయకులు కుమ్మరికుంట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కుంటలో పడి ఒకరి మృతి

అర్వపల్లి: ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ బి. అంజిరెడ్డి తెలిపిన ప్రకారం.. జాజిరెడ్డిగూడేనికి చెందిన పగిడిమర్రి రాజు (45) రోజు మాదిరిగానే శనివారం కూలి పని కోసం అర్వపల్లికి వచ్చాడు. బహిర్భూమి కోసం రామన్నగూడెం శివారులోని కుంట వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి ఈత రాక నీట మునిగి మృతిచెందాడు. సమీపంలోని రైతులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ అంజిరెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఆస్పత్రికి తరలించారు. రాజు గతంలో ప్రజానాట్యమండలి కళా కారుడిగా పనిచేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మునగాల : మండలంలోని ఆకుపాముల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ, ఎత్తిపోతల, విజయ ఆగ్రో ఫీడర్లకు ఆదివారం ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వికాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.